# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 303 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 12-12 -2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

### కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ,
2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు

-మిగతా 2 లో



## గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

- ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు
- హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు
- జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు

హైదరాబాద్, డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
గ్రూప్- 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే హాల్ టికెట్లను

-మిగతా 2 లో



## కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

- అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు
- బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది
- తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు

హైదరాబాద్, డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు.

-మిగతా 2 లో

## రాజీవ్ సివిల్స్ అభయ హస్తం
# సహాయం

### మెయిన్స్ లో ఉత్తీర్ణులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

- యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థుల సత్తా
- యూపీఎస్సీ మెయిన్స్ లో 20 మంది ఉత్తీర్ణత
- మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం రేవంత్ హామీ

హైదరాబాద్, డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి

-మిగతా 2 లో







## వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

### కోర్టులను సూచించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,
వరకట్న వేధింపుల కేసుల్లో కోర్టులు అప్రమత్తంగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా చూడాలని చెప్పింది. భర్త తరపు వారిని ఇరికించే ధోరణులు కనిపిస్తున్న నేపథ్యంలో చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా.. అమాయక

-మిగతా 2 లో

## మోహన్ బాబు మీడియాపై దాడి..



- దాడిని నిరసిస్తూ జర్నలిస్టుల ఆందోళన
- మోహన్ బాబు బేషరుతుగా క్షమాపణ చెప్పాలి
- డిమాండ్ చేసిన టీవీ9 రజినీకాంత్
- మంచు విష్ణు ప్రధాన అనుచరుడు అరెస్ట్

హైదరాబాద్, డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
మంచు మోహన్ బాబు ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఇప్పటికే ఆయన ఇంటి వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు మోహన్ బాబు, మనోజ్, విష్ణు లైసెన్స్

-మిగతా 2 లో



## తెలంగాణకి నంబర్ వన్ విలనే
# కాంగ్రెస్ పార్టీ

- రేవంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనలేదు
- చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు
- తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు
- డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటనకు కారణం కేసీఆర్
- ఎవరో దయతోనో తెలంగాణ రాష్ట్రం రాలేదు
- తెలంగాణ ఉద్యమం, అమరులను అవమానపరుస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

హైదరాబాద్, డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదుఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని

-మిగతా 2 లో



## బీజేపీ ఆచారి అంటే
# పేద ప్రజల అంబులెన్స్

- -అన్నా అంటే నేనున్న అనే నైజం అతని సొంతం
- -తెలంగాణ బీజేపీకి ఆచారి నాయకత్వం అవసరం అంటున్న కార్యకర్తలు

హైదరాబాద్,11 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):
ఉమ్మడి మహబూబ్‌నగర్ నుంచి దక్షిణ తెలంగాణ వరకు ప్రతి గ్రామానికీ చేరువగా ఉంటూ, ప్రజా సేవలో ఎదుగుతున్న నేతగా పేరు పొందిన ఆచారీని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలని పార్టీ కార్యకర్తలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఆచారీ నిబద్ధత, ప్రజల సమస్యలపై స్పందన, నిరంతరం అందుబాటులో ఉండే సహజ

-మిగతా 2 లో

# రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

(మొదటి తరువాయి)



సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్? ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కదారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్దిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్? క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం, ధోల్పూర్ హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ-110069లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.

# బిజెపి ఆచారి అంటే పేద ప్రజల అంబులెన్స్

(మొదటి తరువాయి)



స్వభావం పార్టీకి కొత్త దిశను ఇవ్వగలదని వారు అభిప్రాయపడుతున్నారు.

**ప్రజల అభిమానం, కార్యకర్తల విశ్వాసం**

ఆచారీ పేరు తెలంగాణ వ్యాప్తంగా ఒక స్ఫూర్తిదాయక నాయకుడిగా మారింది. ఆపదలో ఉన్న వారికోసం అంబులెన్స్ కంటే ముందుగా స్పందించగల వ్యక్తిగా పేరు ఉంది. ప్రతి సమస్యకు పరిష్కారం చూపడానికి నిరంతరం ప్రజలతో మమేకమవుతూ, పార్టీకి ఒక బలమైన మద్దతును తీసుకువచ్చే నాయకుడిగా ఎదిగాడు.

ఆచారీ సొంత ప్రాంతమైన పాలమూరు మాత్రమే కాదు, మొత్తం దక్షిణ తెలంగాణలో ప్రజలు అతన్ని ఒక సమస్య పరిష్కారకుడిగా చూస్తున్నారు. ఇది ఆచారీ నాయకత్వానికి కార్యకర్తలు ఎందుకు నమ్మకం వ్యక్తం చేస్తున్నారో స్పష్టంగా చూపిస్తుంది.

**పార్టీకి బలమైన భవిష్యత్**

బీజేపీని రాష్ట్రంలో బలపడించేలా చేయగల నాయకుడు ఆచారీ అని కార్యకర్తలు విశ్వసిస్తున్నారు. అతని నేతృత్వంలో పార్టీ గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు విస్తరించగలదని ఆశిస్తున్నారు. అతని వ్యవహారశైలి, బాధ్యతాయుతమైన పని పద్ధతి పార్టీకి కొత్త దారులు తీసుకొచ్చే శక్తిని కలిగి ఉంది.

**ఆచారీని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలని డిమాండ్**

తెలంగాణ బీజేపీకి ఒక సుస్థిరమైన మార్గదర్శకత్వం అవసరం ఉన్న ఈ సమయంలో ఆచారీ వంటి మూడ్ ఆఫ్ ద మాస్ కలిగిన నాయకుడిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం పార్టీని మరింత బలోపేతం చేయగలదని పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

"ఆచారీ నాయకత్వం పార్టీకి కొత్త శక్తిని ఇస్తుంది. ప్రజలకు మరింత చేరువగా ఉండేలా మార్పు తీసుకురాగల సామర్థ్యం అతనిలో ఉంది. అతనికి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే బీజేపీని తెలంగాణలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం సులభమవుతుంది," అని ఒక సీనియర్ కార్యకర్త పేర్కొన్నారు.

**సేవా దృక్పథంతో ముందుకు**

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధత కలిగిన ఆచారీని రాష్ట్ర నాయకత్వంలోకి తీసుకురావాలని కార్యకర్తలు స్పష్టంగా డిమాండ్ చేస్తున్నారు. "తెలంగాణకు ఆచారీ అవసరం. బీజేపీకి ఆచారీ నాయకత్వం అవసరం," అంటూ కార్యకర్తలు జోరుగా నినదిస్తున్నారు.

## తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

(మొదటి తరువాయి)

హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్యమాభివందనాలు తెలిపారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. కోటి రూపాయల కన్నా, కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని, ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చటం అంటే తెలంగాణ ప్రతీకలను మార్చటమేనని, శిల్పుల గిరాకీ కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు అదే శిల్పులు 'నాడు కేసీఆర్ ప్రభుత్వంతో ఖర్చుపెట్టించారు..ఈనాడు ఈ ప్రభుత్వంతో ఖర్చుపెట్టిస్తున్నారు' అని వాపోయారు.

## కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు



(మొదటి తరువాయి)

కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

(మొదటి తరువాయి)

కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-2 ఎగ్జామ్ లో భాగంగా%౩%. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది.ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు.

## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

(మొదటి తరువాయి)

కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌ను సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉన్నది. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మాడ్యుల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి.. ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది.

## వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

(మొదటి తరువాయి)

కుటుంబ సభ్యులు అనవసర ఇబ్బందులు పడకుండా జాగ్రత్తపడాలని చెప్పింది. ఫ్యామిలీ వివాదాల కారణంగా తలెత్తే క్రిమినల్ కేసుల్లో నిర్దిష్ట ఆరోపణలు లేకుండా కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించడాన్ని ప్రారంభంలోనే అడ్డుకోవాలని జస్టిస్ బీవీ నాగరత్న, ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా గృహ సంబంధిత వివాదాలు తలెత్తిన సమయంలో భర్త కుటుంబ సభ్యులందరినీ ఇరికించే ప్రయత్నం తరచుగా జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమేనని.. న్యాయపరంగా ఇది రుజువైందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి పరిస్థితిలో చట్టాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా అమాయకులు ఎవరూ చిక్కుకోండా కోర్టులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పింది. భర్తతో పాటు ఆయన అతడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై భార్య దాఖలు చేసిన ఓ వరకట్న వేధింపుల కేసును కొట్టివేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. అయితే, ఆ ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## మోహన్ బాబు మీడియాపై దాడి..

(మొదటి తరువాయి)

తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈరోజు ఉదయం 10.30గంటలకు విచారణకు హజరు కావాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే మంచు ఫ్యామిలీలోని గొడవను కవరేజ్ చేయడానికి వెళ్లిన మీడియాపై మోహన్ బాబు దాడి చేయడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో టీవీ9 ప్రతినిధి రంజిత్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కంటికి, చెవికి మధ్య మూడు చోట్ల జైగోమాటిక్ ఎముక విరిగినట్లు వైద్యులు తెలిపారు. టీవీ9 మీడియా ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన అనంతరం అక్కడి నుంచి మోహన్ బాబు, విష్ణు వెళ్లిపోయారు. ప్రస్తుతం మంచు మనోజ్ జల్ పల్లిలోని మోహన్ బాబు ఇంటిలోనే ఉన్నారు. మోహన్ బాబు ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే మోహన్ బాబు, మంచు విష్ణు, మంచు మనోజ్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు.మీడియాపై మోహన్ బాబు దాడి చేసిన ఘటనపై పోలీస్ శాఖ సీరియస్ అయ్యింది. ఈ క్రమంలోనే మోహన్‌బాబు బౌన్సర్లను బైండోవర్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే మోహన్‌బాబు, విష్ణు గన్‌లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు మంచు మోహన్ బాబు, విష్ణు నుంచి తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బుధవారం ఉదయం 10:30 గంటలకు విచారణకు హాజరుకావాలని రాచకొండ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే మోహన్ బాబు నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. జర్నలిస్టుపై దాడికి దిగడంతో మోహన్ బాబుకు వ్యతిరేకంగా పలువురు జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. మీడియాపై దాడికి నిరసనగా ఆయన ఇంటి వద్ద బైఠాయించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు మోహన్ బాబు ఆసుపత్రిలో చేరారు. గచ్చిబౌలిలోని కాంటినెంటర్ ఆసుపత్రిలో ప్రస్తుతం ఆయనకు చికిత్స అందిస్తున్నట్ల సమాచారం. ఆయన వెంట పెద్ద కుమారుడు విష్ణు ఉన్నారు. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై సినీ నటుడు మోహన్‌బాబు దాడిని ఖండిస్తూ హైదరాబాద్ ఫిల్మ్ చాంబర్ దగ్గర జర్నలిస్ట్ సంఘాలు ఆందోళనకు దిగాయి.

# ఘనంగా భగవత్ గీత జయంతి వేడుకలు





యాచారం,11 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం తక్కలపల్లి కొత్తపల్లి గుట్ట పై గీత జయంతి సందర్భంగా భగవద్గీత గీత పఠనం , శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు మరకత శివ లింగం కు ప్రత్యేక పూజలు అభిషేకాలు సత్యనారాయణ స్వామి వ్రతము మరియు అన్నప్రసాధ కార్యక్రమం నిర్వహించారు కొత్తపల్లి గ్రామ వాస్తవ్యులు బూర్గు జగన్ గుప్త అండాలు వారి కుటుంబ సభ్యులు. ఈకార్యక్రమంలో తక్కలపల్లి, కొత్తపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ భృంగి శిరీష్ కుమార్ కి జీవిత సాఫల్య పురస్కారం.



హైదరాబాద్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో తొమ్మిదో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సిటిజన్ డైరెక్టర్ ఐఏఎస్ రాధా హాజరయ్యారు. సీనియర్ సిటిజన్లకు నగరంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను డాక్టర్ బృంగి శిరీష్ కుమార్ కి ఉత్తమ సేవా జీవిత సాఫల్య పురస్కారాన్ని ఐఏఎస్ రాధా చేతులమీదుగా కమిటీ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహారావు, ట్రెజరర్ సత్యనారాయణ చౌదరి, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో అయ్యప్ప స్వామి పడిపూజ




హైదరాబాద్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.

# సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై హైకోర్టుకు అల్లు అర్జున్

హైదరాబాద్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)



ప్రముఖ నటుడు అల్లు అర్జున్ తనపై నమోదైన కేసును కొట్టేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి ఆయనపై కేసు నమోదు చేయబడింది.

# ప్రధాని మోడీ ఓబీసీ అయ్యి ఉండి కూడా న్యాయం చేయకపోవడం విచారకరం







**-తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న ఖాళీల భర్తీలో ఓబీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి:**

**-కేసీఆర్ హయాంలో తమకు సముచిత గౌరవం లభించింది:**

**-దేశవ్యాప్తంగా కులగణనను వెంటనే చేపట్టాలి: ఎంపీ రవిచంద్ర...**

**-చట్టసభల్లో రిజర్వేషన్స్ సాధన,రాజ్యాధికారమే ధ్యేయంగా, లక్ష్యంగా ఓబీసీలు మరింత సంఘటితమై ముందుకు సాగాలి: ఎంపీ రవిచంద్ర**

**-ఓబీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యాన ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్ లో జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర**

న్యూఢిల్లీ, డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):

ఐఏఎస్ రిటైర్డ్ అధికారి చిరంజీవులు ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ సదస్సుకు శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు మధుసూదనాచారి,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే మధుకర్,బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ సుధాకర్ తదితరులు హాజరై ప్రసంగించారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఓబీసీ అయ్యి ఉండి కూడా అన్ని రంగాలలో మనకు అన్యాయమే జరుగుతుండడం తీవ్ర విచారకరమని భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.మోడీ ప్రధాని పదవి చేపట్టి 11సంవత్సరాలు పూర్తైన కూడా కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం, చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఓబీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ఆధ్వర్యాన ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం సదస్సు జరిగింది. కులగణనను దేశవ్యాప్తంగా వెంటనే చేపట్టాలి, చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్స్ కల్పించాలంటూ ఏర్పాటు చేసిన సదస్సుకు ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే పుట్టా మధుకర్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, డాక్టర్ చెరుకు సుధాకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.సదస్సులో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, జనాభాలో 60శాతానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.దేశవ్యాప్తంగా జనగణన త్వరలో మొదలుకానున్నందున,ఇందులో కులగణనను కూడా ఒక అంశంగా చేపట్టి అన్ని కులాల జనాభా మొత్తాన్ని తేల్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తద్వారా వచ్చే ఎన్నికల నుంచి చట్టసభలలో మహిళలతో పాటు ఓబీసీలకు రిజర్వేషన్స్ అమలవ్వడానికి వీలవుతుందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా కులగణన చేపట్టకుండా, ఓబీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించకుండా మహిళా రిజర్వేషన్స్ అమలు పర్చడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.చట్టసభల్లో మహిళ,ఓబీసీ రిజర్వేషన్స్ అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ రాష్ట్రం ఏర్పాటైన మొదట్లోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేసిన విషయాన్ని ఎంపీ వద్దిరాజు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ మంత్రిమండలిలో ఏడాదిగా ఖాళీగా ఉన్న 6 స్థానాల భర్తీ సందర్భంగా బీసీలకు ప్రాధాన్యతనివ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో బీసీలకు సముచిత గౌరవం లభించిందని వివరించారు.మనమందరం మరింత ఐకమత్యంతో ముందుకు సాగడం ద్వారా చట్టసభల్లో రిజర్వేషన్స్ సాధించుకుందామని ఎంపీ రవిచంద్ర ఓబీసీలకు పిలుపునిచ్చారు.ఈ విధమైన సభలు, సమావేశాలు, సదస్సులు, చర్చాగోష్ఠుల ద్వారా ఓబీసీల సంఘటిత శక్తిని దేశవ్యాప్తంగా చాటి చెబుదామన్నారు.ఈ సదస్సులో మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, మాజీ ఎమ్మెల్యే అనిల్, ఓబీసీ నాయకులు సిద్ధేశ్వర్, డీ.వేలాద్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి ఓబీసీల ఐక్యత వర్ధిల్లాలి", "చేపట్టాలి చేపట్టాలి కులగణనను దేశవ్యాప్తంగా వెంటనే చేపట్టాలి", "ఏర్పాటు చేయాలి ఏర్పాటు చేయాలి కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి", " అమలు చేయాలి అమలు చేయాలి చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్స్ అమలు చేయాలి" అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**-డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ**



షాద్ నగర్,డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):

షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర రెండు 108 అంబులెన్స్‌ను షాద్ నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా షాద్నగర్ శాసనసభ్యులు స్త్రీ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ఒక అంబులెన్స్ నందిగామ మండల కు చెందినది, మరొక అంబులెన్స్ చౌదరి గూడ మండల్ కు సంబంధించినది, ఒక్కొక్క అంబులెన్స్ తయారీ ఖర్చు 12 లక్షలు ఖర్చు చొప్పున, . రెండు అంబులెన్స్‌కు 24 లక్షల రూపాయలు ఖర్చు అయిందని చెప్పారు.ఈ అంబులెన్స్ లో ఈరోజు నుండి ఆయా మండల్ కు సంబంధించిన వారు, ఎమర్జెన్సీ కేసులను, హయ్యర్ ఆస్పత్రులకు తరలించడానికి ఈ వాహనాలను ప్రజలు ఉపయోగించుకోవచ్చును అని తెలియజేశారు. ఈ వాహనాలు 24 గంటలు ఆయా మండల్ లో అందుబాటులో ఉంటాయి చెప్పారు. ఏ గ్రామంలోనైనా అత్యవసర పరిస్థితులలో 108 నెంబర్ కి కాల్ చేసినట్లయితే, ఈ వెహికల్ వెంటనే స్పందిస్తుంది అని, ఇందుమూలంగా నందిగామ మండల ప్రజలకు మరియు చివరి కూడా మండల ప్రజలకు తెలియజేయడమేమనగా, ఎమర్జెన్సీలో ఉన్నావారు ఈ వెహికల్ ను, ఈరోజు నుండి108 వాహనాన్ని ఎమర్జెన్సీలో ఉపయోగించుకోగలరని శ్రీ వీర్లపల్లి శంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సులోచనకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ విజయలక్ష్మి , హెల్త్ ఎజుకేటర్ జె శ్రీనివాసులు, 108 డిస్టిక్ మేనేజర్ శ్రీకాంత్, 108 డిస్టిక్ సూపర్వైజర్ రాజబాబు, మండల పార్టీ అధ్యక్షులు నేతలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, నరసింహులు, శ్రీనివాస్, రాములు గౌడ్, స్థానిక నేతలు శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్,జంగారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# ఉర్కొండలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

ఉర్కొండ, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)



ఉర్కొండ మండల పరిధిలోని ఉర్కొండ పేటలో ప్రభుత్వం ప్రాథమిక ఉన్నత పాఠశాల వద్ద సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో మరియు అథ్లెటిక్స్ విభాగాల్లో బాలురు మరియు బాలికల జట్లు పాల్గొన్నాయి. కబడ్డీ బాలుర నాలుగు జట్లు, కబడ్డీ బాలికల నాలుగు జట్లు, వాలీబాల్ బాలుర నాలుగు జట్లు, వాలీబాల్ బాలురు మూడు జట్లు, ఖో ఖో బాలురు నాలుగు జట్లు, ఖో ఖో బాలికలు ఐదు జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. అథ్లెటిక్స్ లో 100, 200, 4800 మీటర్ల పరుగులు, త్రో బాల్, లాంగ్ జంప్, హై జంప్ పోటీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సంతోష్ రావు, మండల ప్రత్యేక అధికారి రామకోటి, తాసిల్దార్ మురళీమోహన్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఎంపీవోయ్ ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ రోజు గెలుపొందిన క్రీడాకారులు 16 డిసెంబరు 2024 నుండి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనవలసి ఉంటుంది. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

## రాంనుంతల గ్రామంలో బీజేపీ బూత్ అధ్యక్షునిగా వరికుప్పల గిరిధర్



**ఆమనగల్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ మండలం రాంనుంతల గ్రామం బూత్ నంబర్ 171 లో బీజేపీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయ, ఆమోదం మేరకు కల్వకుర్తి బీజేపీ కన్వీనర్ గోరేటి నరసింహ మరియు జిల్లా ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షునిగా వరికుప్పల గిరిధర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి ఆకటి మల్లేష్, గొడుగు రమేష్, వరికుప్పల రవి, డి. శేఖర్, వి. ఈశ్వర్, వి. వెంకటేష్, రవి, డి. నరసింహ, శ్రీకాంత్, పవన్, కృష్ణ, పవన్, గోపాల్, శ్రీనివాస్, జయంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్‌లో ఇండియా 1 ఏటీఎం చోరీకి విఫలయత్నం



**ఆమనగల్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ మండలంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఇండియా 1 ఏటీఎం ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేయడానికి విఫలయత్నం చేశారు. ఈ ఘటనపై ఆమనగల్ ఎస్సై వెంకట్ వివరాలు వెల్లడించారు. బస్టాండ్‌లో ఉన్న ఏటీఎం వద్దకు వచ్చి గుర్తు తెలియని వ్యక్తి సేఫ్ లాకర్‌ను విరగొట్టేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్సై వెంకట్ క్లూస్ టీం తో ఏటీఎం వద్దకు వెళ్లి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెంకట్ తెలిపారు.

## సర్దార్‌కు ఆత్మీయ వీడ్కోలు



**కడ్తాల్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండలంలో 2021 నుండి జూలై 2024 వరకు మండల విద్యాధికారిగా సమర్థవంతంగా పనిచేసిన సర్దార్‌కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఏఎంసీ అధ్యక్షులు యాట గీత నరసింహ ముదిరాజ్, ఉపాధ్యక్షులు గూడూరు భాస్కర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ సర్పంచుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏడ నరసింహ, బిచ్చ నాయక్, ఎంఈఓ సత్యనారాయణ, జిహెచ్ఎం శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు జంగయ్య, అబ్దుల్ రజాక్, సంతోష్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, టిపస్ జిల్లా అధ్యక్షులు కాశి రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శాలివాహన కుమ్మరి సంఘం కడ్తాల్ నూతన అధ్యక్షుడిగా ఎగిరిశెట్టి శ్రీశైలం



**కడ్తాల్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ శాలివాహన కుమ్మరి సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎగిరిశెట్టి శ్రీశైలం అధ్యక్షుడిగా, ఎగిరిశెట్టి శ్రీకాంత్, ఎగిరిశెట్టి శివ ఉపాధ్యక్షులుగా, ఎగిరిశెట్టి యాదగిరి ప్రధాన కార్యదర్శిగా, ప్రశాంత్ కోశాధికారిగా, ఎగిరిశెట్టి రమేష్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దోనాదుల మహేష్, కడ్తాల్ మండలం కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు ఎగిరిశెట్టి కరుణాకర్, మరియు కుల సంఘం పెద్దలు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ భూ నీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**షాద్ నగర్,11 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
షాద్ నగర్ పట్టణంలో శ్రీ భూ నీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఈ నెల 16 న ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని పట్టణంలోని ఠాగూర్ స్కూల్ ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటలకు వైభవంగా ప్రారంభిస్తున్నారు. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో శ్రీ భాష్యం వెంకటాచార్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో భాష్యం సాయి కిరాణా చార్యులు (దైవ యాగ్నికులు)ల ఆధ్వర్యంలో శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. కళ్యాణ మహోత్సవంలో భాగంగా విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచన, ఋత్విక్ కరణా, రక్షా బంధన ఆరాధన, కళ్యాణా ఉత్సవం, దంపతీయుక్త వేద ఆశీర్వచనములు, స్వామి వారి తీర్థ ప్రసాద గోష్టి, మంగళం మహత్ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని స్వామి వారి అనుగ్రహాన్ని పొందాలని నిర్వాహకులు కోరారు.
కళ్యాణం లో కూర్చునే దంపతులు వారి పేర్లు ముందు గానే నమోదు చేసుకోవాలి సంప్రదించవలసిన నంబర్లు : 6281887290 9989008475

## జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య



**హైదరాబాద్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రముఖ నటుడు మోహన్ బాబు కుమారుడు వ్యక్తిగత పంచాయతీలో జర్నలిస్టుపై దాడి చేయడం సరికాదని మంత్రి పొన్నం అన్నారు. జర్నలిస్టులకు ప్రజా పాలన ప్రభుత్వం అండగా ఉంటుందని, జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు. రిపోర్టర్ రంజిత్ ఆరోగ్య పరిస్థితిపై జిల్లా కలెక్టర్ మరియు వైద్య శాఖ అధికారులకు సమాచారం అందించామన్నారు. దాడి సంఘటనపై విచారణ చేసి సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని పొన్నం తెలియజేశారు.

## దుర్గా నగర్ కాలనీలో దొంగల బీభత్సం

**హైదరాబాద్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరంలో దొంగతనాలు పెరిగిపోతున్నాయి. కర్మాన్‌ఘాట్‌లోని దుర్గానగర్ కాలనీలో జరిగిన దొంగతన ఘటన స్థానికులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. రోడ్డు మీద నడుస్తున్న వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని, బైక్‌పై వచ్చిన ఇద్దరు దొంగలు మొబైల్ ఫోన్‌ను లాక్కెళ్లారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ సేకరించేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ, కాలనీలో ఉన్న సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదు అని సమాచారం,ప్రజల భద్రత కోసం అమర్చిన సీసీటీవీ కెమెరాలు సరిగా పనిచేయకపోవడం వల్ల నేరస్తుల వివరాలు సేకరించడంలో పోలీసులు విఫలమయ్యారు. ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి సీసీటీవీలను ఇన్‌స్టాల్ చేయించినప్పటికీ, అవి నిర్వహణ లేకుండా పాడైపోయాయి అని విమర్శలు వినిపిస్తున్నాయి.

## వనపర్తి జిల్లాలో మోరిలో పడి వ్యక్తి మృతి

**వనపర్తి, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వనపర్తి జిల్లాలో మోరిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం కొత్తకోట పట్టణానికి చెందిన సాకలి వెంకటస్వామి పట్టణంలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రి ముందు ఉన్న మోరిలో పడి మృతి చెందాడు.



## అదుపు తప్పిన విద్యార్థుల ఆటో..



**షాద్ నగర్,11 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బై పాస్ రోడ్డు లో స్కూల్ నుండి విద్యార్డులను ఇంటికి తీసుకెతున్న ఆటో బ్రేకులు ఫెయిల్ అయ్యి రోడ్డు కిందకు వెళ్లి రెండు స్తంభాల మధ్య ఇరుక్కుపోయింది, దాంట్లో ఉన్న విద్యార్డులు పెద్దగా అహకారాలు చెయ్యడం తో అటుగా వెళ్తున్న వాహనదారులు వాహనం లో ఇరుక్కుపోయిన విద్యార్డులను రక్షించి బయటికి తీసుకొచ్చారు. విద్యార్డులు చదువుకోవడానికి దూసకల్ గ్రామం నుండి ప్రతి రోజూ షాద్ నగర్ పట్టణం లోని ఒక ప్రైవేటు పాఠశాలకు వచ్చి వెళ్తుంటారు. ప్రమాదం లో విద్యార్డులు ఎవరికి ఏమి కాకపోవడం తో తల్లితండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఘనంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం





**ఆమనగల్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ మండలంలో సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి క్రీడలు జరుగుతున్నాయి. దాదాపు 30కి పైగా పాఠశాలలు మరియు ఆమనగల్ మండలంలోని వివిధ గ్రామాల నుండి టీములు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి. కార్యక్రమ ప్రారంభోత్సవానికి మండల స్పెషల్ ఆఫీసర్ ఆదిలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపల్ కమిషనర్ వసంత, మండల విద్యాధికారి పాండు, పీడిలు నజరీన్, మహమ్మద్, చందర్, వివిధ పాఠశాలల నుండి పిఈటీ లు, విద్యార్థులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాల్లో 'జయ జయహే తెలంగాణ'

– విద్యాశాఖ ఆదేశాలు




**హైదరాబాద్, డిసెంబరు 11 (నీలగిరిఎక్స్‌ప్రెస్)**
పాఠశాల పాఠ్య పుస్తకాల్లో రాష్ట్ర గేయం 'జయ జయహే తెలంగాణ' వచ్చే విద్యా సంవత్సరానికి (2025-26) ఒకటి నుంచి పదో తరగతి పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.

## ఈనెల 16న ఆమనగల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆమనగల్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ మండల కేంద్రంలో ఈనెల 16న లైన్స్ క్లబ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆమనగల్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, పిఆర్ఓ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. కంటి సమస్యలున్న వారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు వంటి గుర్తింపు కార్డులతో ఈ శిబిరానికి హాజరై ఉచిత చికిత్సలు పొందాలని సూచించారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఉచితంగా రామ్ రెడ్డి లైన్స్ ఆసుపత్రికి తీసుకెళ్తామని లక్ష్మారెడ్డి, పాషా తెలిపారు.

# టీవీ9 జర్నలిస్టు రంజిత్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

**-దాడి చేసిన నటుడు మోహన్ బాబు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతిపత్రం**

**-వినతి పత్రం ఇచ్చిన టియుడబ్ల్యుజేఐజే యూ మఫీషియల్ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ మరియు పట్టణ జర్నలిస్టులు**



**షాద్ నగర్,డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):** టీవీ9 జర్నలిస్టు రంజిత్ పై జరిగిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన నటుడు మోహన్ బాబు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్డిఓ సరితకు, టియూడబ్ల్యూజేఐజేయు మఫీషియల్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ఏ పేపర్ శ్రీను వినతి పత్రం ఇచ్చారు. జర్నలిస్టుపై దాడి చేయడం హేయమైన చర్య అంటూ, సమాజంలో జరుగుతున్న అవినీతిని ధైర్యంగా బహిర్గత పరిచి ప్రజలకు న్యాయం చేసే జర్నలిస్ట్ లపై దాడి చేయడం సమంజసం కాదంటూ, పత్రికారంగం ద్వారానే ప్రజలకు స్వేచ్ఛ లభిస్తుందని, అవినీతి అధికారులను గాని, అవినీతి నాయకులను గాని ప్రజలకు బహిర్గత పరిచేది కేవలం జర్నలిస్టులేనని, జర్నలిస్టులపై దాడి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, దాడులతో జర్నలిస్టులను భయపెట్టాలని కోవడం సహించబోమని ఇప్పటికైనా అధికారులు మేల్కొని నటుడు మోహన్ బాబు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని గుడిపల్లి శ్రీనివాస్ తో పాటు పట్టణ జర్నలిస్టులు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో హెచ్ఎంటీవీ శ్రీనివాస్, దృశ్యం నరేందర్, సీ మై టీవీ మల్లికార్జున్, వి5 ఖాజా సోహెల్ ఆదాబ్ హైదరాబాద్ బైరమోని మహేష్ కుమార్ , ప్రజా సాక్షి గంతల నాగరాజ్, టైమ్స్ 24 జంగం శ్రీకాంత్, విశాలాంధ్ర ఇలియాస్, 3టీ టీవీ న్యూస్ జగన్, ద హాన్స్ ఇండియా శివ, 6టీవీ విష్ణు, ఆ రాజేష్ స్టూడియో 18 శ్రీనివాస్, ప్రజాపక్షం రమేష్, బి 9 శ్రవణ్ గౌడ్, న్యూస్ నైన్ సవాల రాజు, అమ్మ న్యూస్ సాబెర్, మనసాక్షి సమీ, నమస్తే భారత్ ముప్పిడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో టీజీటీఏ పాత్ర కీలకం







**-రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాములు**

**-టీజీటీఏ మేడ్చల్**

**-మల్కాజిగిరి జిల్లా కమిటీ నియామకం ...**

**మేడ్చల్, డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలో నిర్వీర్యమైన రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడంలో తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) పాత్ర కీలకమైనదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాములు పేర్కొన్నారు. రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందేలా చూడాలన్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు రాములు విచ్చేసి మాట్లాడారు. గత ప్రభుత్వంలో తెచ్చిన ధరణితో అధికారులు ఉన్న అధికారాలను కోల్పోయి ప్రజలకు సేవ చేసే అవకాశం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తెస్తున్న కొత్త రెవెన్యూ ఆర్వోఆర్ చట్టంతో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ చట్టంతో ప్రజలకు మెరుగైన సేవలను తహశీల్దార్లు అందించాలని ఈ సందర్భంగా రాములు కోరారు. ఈ సందర్భంగా టీజీటీఏ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.రాజేష్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ఎం హసీనా, అసోసియేట్ ప్రెసిడెంట్లుగా ఎన్.రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఏ మథీన్, ఉపాధ్యక్షులుగా జె.స్వామి, బి.చంద్రశేఖర్, సెక్రటరీలుగా ఎండీ గులాం ఇద్రిల్, జాయింట్ సెక్రటరీగా సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా విజయ్‌కుమార్, కోశాధికారిగా కె.సీతారాం ఎన్నికయ్యారు.

# అరుణోదయ పోరాట చరిత్రకు 50 ఏళ్లు

**-అరుణోదయ విప్లవ పాటలతో ప్రజా సమస్యలపై పోరాడింది**

**- అరుణోదయ 50 వసంతాల కరపత్రాలు విడుదల**



**వనపర్తి డిసెంబర్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** అరుణోదయ 50 వసంతాల కరపత్రాలను ఎస్.ఎన్ శంకరన్ పార్కులో బుధవారం ఆ సంఘ నేతలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ప్రముఖ కవి జనజ్వాల మాట్లాడుతూ కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో 1974లో ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా అరుణోదయ పురుడు పోసుకుందన్నారు. 1974 నుంచి నేటి వరకు విప్లవ ఉద్యమంలో ఆట,పాట,మాటల ద్వారా ప్రజల్లోకి వెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడుతూ ప్రజల్లో నూతన ఉత్తేజాన్నినింపుతూ,ఎన్ని నిర్బంధాలు ఆటుపోట్లు ఎదురైన నేటికీ అరుణోదయ పీడిత వర్గాలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతుందని వారన్నారు. 2024 నాటికి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కవి గాయని విమల అక్క ఆధ్వర్యంలో వేడుకలను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరపనున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకలకు ప్రజాస్వామ్యవాదులు,విప్లవ విద్యార్థి సంఘాల నాయకులు, కవులు,కళాకారులు, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయగలరని కోరారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి

**-ఎమెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా, శంభీపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వానపత్రికలను పలువురు అందజేశారు.

# నిర్లక్ష్యమైన డ్రైవింగ్‌పై రవాణా శాఖకు మంత్రి పొన్నం ఆదేశాలు



**హైదరాబాద్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ రవాణా శాఖ అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై, నిబంధనలు పాటించని వాహనదారులపై, మంత్రి రవాణా శాఖకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ మరియు రహదారి భద్రతలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన వారి లైసెన్సులను రద్దు చేస్తున్నామని రవాణాశాఖ అధికారులు తెలిపారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కేసులు ఎక్కడ నమోదైనా లైసెన్స్ సస్పెన్షన్ అధికారాన్ని రవాణాశాఖ అధికారులకే ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఒకే వ్యక్తి మూడు సార్లు మద్యం మత్తులో వాహనం నడిపినట్లు కేసు నమోదైనా, అధిక వేగంతో నడిపినా వాహనాదారుని లైసెన్సును సస్పెండ్ చేస్తారు. తనిఖీ అధికారుల నుంచి వాహనదారుని వివరాలు రవాణాశాఖ కార్యాలయానికి చేరితే సస్పెన్షన్ ప్రక్రియ వేగవంతం అవుతుందని, డ్రైవింగ్ లైసెన్సు విధానాన్ని కట్టుదిట్టం చేసేందుకు డేటాబేస్‌ను ఆధునీకరించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారని అధికారులు తెలిపారు.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్ - ఏటీఎం ద్వారా నగదు విత్‌డ్రా



**హైదరాబాద్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్. త్వరలోనే ఉద్యోగ భవిష్యనిధి సొమ్ము ఉపసంహరణ మరింత తేలిక కానుంది. ఈపీఎఫ్ఓ చందాదారులు నేరుగా ఏటీఎంల ద్వారా తమ పీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకునే అవకాశం త్వరలో కల్పించనున్నట్లు కార్మికశాఖ కార్యదర్శి సుమిత దావ్రా వెల్లడించారు.

కార్మికులకు మెరుగైన సేవల కోసం కార్మిక మంత్రిత్వ శాఖ తన ఐటీ వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తోందని అన్నారు. క్లెయిమ్‌లు వేగంగా పరిష్కరిస్తున్నామని, చందాదారులు, లబ్ధిదారులు ఏటీఎంల ద్వారా నగదును సులభంగా పొందవచ్చని తెలిపారు. వచ్చే ఏడాది జనవరి నుండి ఈ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. “చందాదారులకు మెరుగైన సేవలను అందించేందుకు సాంకేతిక వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నాం. ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి ఇందులో పురోగతి గమనించవచ్చు. జనవరి 2025 నాటికి మరిన్ని మార్పులు వస్తాయని ఆశిస్తున్నాం” అని సుమిత దావ్రా అన్నారు. ఈపీఎఫ్‌వో సేవలను మరింత మెరుగుపరచడం సహా, ఖాతాదారుల జీవన సౌలభ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# శివాలయం ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో శంభీపూర్ కృష్ణ



**పటాన్‌చెరు, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారం మండలం మంగంపేటలోని శివాలయం ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ, ఆలయ విగ్రహ ప్రతిష మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీల్లో దారుణంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

## అధ్వాన స్థితిలో గాలిలో నాణ్యత



**న్యూఢిల్లీ, డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీ, జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ ఉదయం రాజధానిలో ఉష్ణోగ్రతలు 4.9 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. నిరాశ్రయులు నైట్ షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు. చలికి తోడు ఢిల్లీలో వాయు కాలుష్యం అధ్వాన స్థితిలోనే కొనసాగుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. ఇవాళ ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 209గా నమోదైంది. ఆనంద్ విహార్ ప్రాంతంలో ఏక్యూఐ 218గా, అశోక్ విహార్‌లో 227, ద్వారకాలో 250, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 218గా నమోదయ్యాయి. ఇక ఆయా నగర్‌లో 148, బురారీ క్రాసింగ్ వద్ద 187, ఛాందినీ చౌక్ ప్రాంతంలో 181, డీటీయూలో 165గా ఏక్యూఐ నమోదైనట్లు సీపీసీబీ తెలిపింది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# ధర్పనం



కల్వకుర్తి మండల విద్యాధికారి గారు... బుధవారం కార్యాలయానికి సెలవు దినం కాదు... మిట్ట మధ్యాహ్నం కార్యాలయానికి తాళాలు వేస్తే ఎలా సారూ... సాక్షాత్తూ మండల విద్యాశాఖ కార్యాలయమే ఇలా పని చేస్తుంటే ఇక వ్యవస్థ గురించి చెప్పనక్కర్లేదు... జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు ప్రజలు కోరుతున్నారు.

# 1ఎం1బి - 8వ యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్ లో తెలంగాణ యువ ప్రతినిధులు






**హైదరాబాద్, డిసెంబరు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
1ఎం1బి - 8వ యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్ లో తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికైన యువ ఆవిష్కర్తల బృందం యునైటెడ్ స్టేట్స్, న్యూయార్క్ నగరంలో పర్యటిస్తోంది. ఈ బృందంతో కలిసి, టాస్క్ - సి వో వో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కాదు

## - లోక్ సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**న్యూఢిల్లీ డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కాదని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది. తెలంగాణ లో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ స్థాపనకు అవకాశం లేదని పరోక్షంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పై కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం లోక్ సభలో బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ముడి ఇనుము నిల్వల కేటాయింపు అంశాన్ని పెద్దపల్లి గడ్డం వంశీకృష్ణ లేవనెత్తారు. ఈ ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాతపూర్వక సమాధానం ఇచ్చారు. తెలంగాణలోని మహబూబాబాద్, వరంగల్, కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలలో తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(టీఎస్ఎండీసీఎల్) కు ఎలాంటి ముడి ఇనుము, ఖనిజ నిల్వలు కేటాయించలేదని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు వీలుగా తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు 65.20 చదరపు కిలోమీటర్ల పరిధిలో ముడి ఇనుము, ఖనిజ నిల్వల కోసం 2019లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర ఉక్కు శాఖ తో పాటు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ పరిశీలించాయని తెలిపారు. ఈ పరిశీలనలో తెలంగాణలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా(సెయిల్) ఆధ్వర్యంలో సమీకత స్టీల్ ప్లాంట్ సాధ్యం కాదని పరిశీలనలో స్పష్టమైందని చెప్పారు. ముడి ఇనుము, ఖనిజ ఏరియా ను రిజర్వు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను 2021లో రాష్ట్రానికి తిరిగి పంపించినట్టు సమాధానంలో స్పష్టం చేశారు. కాగా ఏపీ విభజన చట్టం -2014 లో పొందుపరిచినట్టు తెలంగాణ లో బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెస్తోన్న విషయం తెలిసిందే. ఇదే దిశలో ఏడాది క్రితం సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలిసి విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని కోరారు. అలాగే బయ్యారం స్టీల్ ప్లాంట్ విషయాన్ని కేంద్రం దష్టికి తెచ్చారు. అయితే%ా% ఎంపీ గడ్డం వంశీ కష్ణ అడిగిన ప్రశ్నకు మరోసారి బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పై విముఖతనే చూపింది.

# ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

## -సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం
## -శరద్ పవార్ తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ




**న్యూఢిల్లీ, డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమానాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్టు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపోతేనే సందేహాలా?, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా? అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీంకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

# సిరియా అంతర్యుద్ధంలో చిక్కుకున్న భారతీయులు

## -క్షేమంగా తీసుకొచ్చిన దౌత్యవేత్తలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సిరియాలో నెలకొన్న అంతర్యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నడుం బిగించింది. సుమారు 75 మందిని సిరియాలోని కల్లోల ప్రాంతం నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. వారిలో 44 మంది జైరీన్ (ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్రికులు) ఉన్నారని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఇప్పుడు భారతీయులు కనిపిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడ ఏ సంక్షోభం తలెత్తినా.. అక్కడ చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి చేర్చేందుకు భారత ప్రభుత్వం 'ఆపరేషన్లు' చేపడుతోంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైనప్పుడు ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయ వైద్య విద్యార్థులు, ఇతరులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చేందుకు 'ఆపరేషన్ గంగా' చేపట్టిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు తాజాగా సిరియాలో నెలకొన్న అంతర్యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నడుం బిగించింది. సుమారు 75 మందిని సిరియాలోని కల్లోల ప్రాంతం నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. వారిలో 44 మంది జైరీన్ (ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్రికులు) ఉన్నారని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. జమ్ము-కాశ్మీర్‌కు చెందిన ఈ 44 మంది సిరియాలోని ఇస్లాంలో షియా వర్గానికి చెందిన పవిత్ర స్థలాల్లో ఒకటైన 'సైదా జైనాబ్' వద్ద వీరంతా చిక్కుకున్నారు. సరిగ్గా అదే సమయంలో సిరియా రాజధానిని తిరుగుబాటు దళాలు హస్తగతం చేసుకోవడం, 24 ఏళ్ల పాటు అధ్యక్షుడిగా పనిచేసిన నియంత మహమ్మద్ అల్ బషీర్ దేశం విడిచి రష్యాకు పారిపోవడం జరిగాయి. పూర్తి అల్లకల్లోలంగా ఉన్న ఆ దేశం నుంచి తమను స్వదేశానికి పంపాలని అభ్యర్థించారు. వారితో పాటు వేర్వేరు కారణాలతో సిరియాలో ఉంటున్న భారతీయులు కూడా స్వదేశానికి తిరిగొచ్చే ప్రయత్నాల్లో భాగంగా అక్కడున్న భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించారు. దీంతో వారిని సిరియా రాజధాని డెమాస్కస్ నుంచి పొరుగుదేశం లెబనాన్ రాజధాని బీరుట్‌కు తరలించారు. బీరుట్ నుంచి భారత్‌లోని వివిధ నగరాలకు కమర్షియల్ ఎయిర్‌లైన్స్ సేవలు కొనసాగుతున్నాయి. వాటిలో తమ తమ స్వస్థలాలకు చేరుకునేలా దౌత్యాధికారులు సహకరించారు. అసలే దశాబ్దాలుగా సిరియా అంతర్గతంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యంత కిరాతక ఉగ్రవాద సంస్థగా పేరుమోసిన "ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాఖ్ అండ్ సిరియా పురుడు పోసుకున్నది కూడా ఈ దేశంలోనే. ఓవైపు నియంత అల్ బషీర్ పాలన, మరోవైపు "హయత్ తహ్రీర్ అల్-షాం" తిరుగుబాటుదారులు, ఇంకోవైపు ఉగ్రవాదులు.. ఇలా అన్ని రకాలుగా తీవ్రమైన హింస, నిర్బంధాన్ని ఎదుర్కొంటున్న ఆ దేశం నుంచి మిలియన్ల సంఖ్యలో శరణార్థులుగా యూరప్ సహా ప్రపంచంలోని వివిధ దేశాలకు వలసపోయారు. ప్రస్తుతం నియంత పాలన పోయి గతంలో తిరుగుబాటుదారుల పాలన రావడం "పెనం మీద నుంచి పొయ్యి"లో పడ్డట్టుగా మారిందని అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.